
ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 33.0
కనిష్ఠం 23.4

ANDHRAJYOTHY



యాదాద్రి భువనగిరి

5

ఆదివారం 6 అక్టోబరు 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

వృద్ధురాలిని ఢీకొట్టిన
పేట అదనపు కలెక్టర్ కారు
» జనగామ జిల్లాలో ఘటన

ఇరు కుటుంబాలను
కుంగదీసిన మృత్యువు
వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

•7లో..



నల్లగొండ జిల్లా డిండి మండలం చెరుకుపల్లిలో విత్తన సాగు క్షేత్రాన్ని పరిశీలిస్తున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

విత్తన ఉత్పత్తులను పెంచడం ద్వారా జిల్లాను విత్తనోత్పత్తి కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. నీరు, విద్యుత్‌తో పాటు వనరులు అధికంగా ఉన్న ప్రాంతాన్ని ఎంచుకొని విత్తనోత్పత్తి చేయాలన్నది లక్ష్యం. అందులో భాగంగా డిండి మండలాన్ని విత్తనోత్పత్తి కేంద్రంగా అధికారులు ఎంచుకున్నారు. గతంలో కొన్ని ప్రాంతాలకే పరిమితమైన విత్తనోత్పత్తుల సాగును క్రమంగా విస్తరించనున్నారు.

\- నల్లగొండ

విత్తనోత్పత్తికి వ్యవసాయశాఖ ప్రణాళిక


- డిండి కేంద్రంగా విత్తనాల సాగు
- నేషనల్ సీడ్ కార్పొరేషన్‌తో ఒప్పందాలు
- తొలుత వరి, వేరుశనగ విత్తనాలు
- రానున్న రోజుల్లో మరికొన్ని రకాల విత్తనాలు

నల్లగొండ జిల్లా డిండి మండలంలోని చెరుకుపల్లితో పాటు డిండి ప్రాంతంలో విత్తనాలను ఉత్పత్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మండలంలో ప్రభుత్వానికి సంబంధించి 200 ఎకరాల వరకు సాగు భూమి ఉంది. అయితే గతంలో సైతం విత్తనోత్పత్తి చేయాలని నిర్ణయించినా, పలు కారణాలతో ముందుకు సాగలేదు. ఈ సారి డిండి ప్రాజెక్టు నిండటంతో ఈ ప్రాజెక్టు కాల్వ వెంట ప్రభుత్వ సాగు భూములు ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ భూముల్లో విత్తనోత్పత్తులు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. మేలు రకం, ఎక్కువ దిగుబడినిచ్చే విత్తనాలను ఇక్కడ సాగు చేయనున్నారు. వచ్చే యాసంగి సీజన్ నుంచే ఇక్కడ విత్తనోత్పత్తి ప్రారంభించనున్నారు. ప్రతీ పంట సాగుకు విత్తనమే మూలం కావడంతో వాటి ఉత్పత్తిలో గణనీయ ప్రగతి సాధించేందుకు వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొందించింది. ఎక్కువ ఉత్పత్తి వచ్చే విత్తనాల కోసం రైతులు ఏటా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థలు విత్తనోత్పత్తి చేస్తే వాటిపై రైతులు సైతం ఆసక్తి కనబరుస్తారు. విత్తన పంటల సాగుకు డిండి మండలంలోని 200 ఎకరాల భూమి అనువుగా ఉండటంతో పాటు వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలించడంతో యాసంగి నుంచే విత్తనోత్పత్తి ప్రారంభించనున్నారు.

నేషనల్ సీడ్ కార్పొరేషన్‌తో ద్వారా

డిండి మండలంలో విత్తనోత్పత్తి చేపట్టేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు నేషనల్ సీడ్ కార్పొరేషన్ సంస్థతో ఒప్పందం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో డిండి మండలంలో 200 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండటంతో అందులో తొలుత వరి, వేరుశనగ విత్తనాలు ఉత్పత్తిని చేయనున్నారు. 80ఎకరాల్లో వరి, 30ఎకరాల్లో వేరుశనగ విత్తనోత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ యాసంగి సీజన్‌లో అంటే ఈ నెల నుంచే విత్తనోత్పత్తి సాగు చేపట్టనున్నారు. 120 రోజుల్లో పంట దిగుబడులు వచ్చిన అనంతరం వాటిని నేషనల్ సీడ్ కార్పొరేషన్‌కు అందజేస్తారు. విత్తనోత్పత్తి క్షేత్రంలో వ్యవసాయశాఖ ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ప్రధానంగా డిండి పరిసర ప్రాంతాలతో పాటు చెరుకుపల్లిలో విత్తనోత్పత్తి చేయనున్నారు. ఆ తరువాత రానున్న రోజుల్లో పలు గ్రామాలను ఎంపిక చేసి విత్తనోత్పత్తులను పెంచి నేషనల్ సీడ్ కార్పొరేషన్‌కు విత్తనాలు సరఫరా చేయనున్నారు. డిండి సీడ్ ఫాంలో ఉత్పత్తులను పెంచి మరికొన్ని ప్రాంతాలకు మార్గదర్శకంగా ఉండాలనేదే వ్యవసాయశాఖ ఆలోచన. రానున్న రోజుల్లో డిండి మండలంలోని డిండి సీడ్ ఫాంలో మిగిలిన 90ఎకరాల్లో ఇతర రకాల విత్తనోత్పత్తులు కూడా పెద్ద మొత్తంలో చేపట్టనున్నారు. డిండి ప్రాజెక్టు కాల్వ నుంచి వచ్చే నీటిని ఉపయోగించుకోవడంతో పాటు రానున్న రోజుల్లో నీటి అవసరాలు దృష్టిలో ఉంచుకొని ఆ భూముల్లో ఉన్న బోరుల ద్వారా విత్తన పంటల సాగు చేపట్టనున్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు



ప్రభుత్వరంగ సంస్థల నుంచే రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ జిల్లాలోని డిండి మండలాన్ని ఎంచుకుంది. ఇప్పటికే డిండి సీడ్‌ఫాం ఉన్నా, అది పూర్తిస్థాయిలో వినియోగంలో లేదు. దీంతో దీన్ని పూర్తిస్థాయిలో దారిలో పెట్టేందుకు రాష్ట్ర, జిల్లా వ్యవసాయశాఖ అధికారులు దృష్టి కేంద్రీకరించారు. త్రిపురారం మండలంలోని కంపసాగర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యునివర్సిటీ ద్వారా విత్తనోత్పత్తి జరుగుతుండగా, తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయశాఖ డిండిలో విత్తనోత్పత్తి చేపడుతోంది. డిండిలో ఈ సీజన్‌లో విజయవంతం అయితే ప్రభుత్వం మరికొన్ని విత్తనోత్పత్తి ప్రాజెక్టులను చేపట్టి రైతులతో కూడా విత్తనోత్పత్తి పథకాలను చేపట్టాలని నిర్ణయించింది. 80ఎకరాల్లో వరి, 30ఎకరాల్లో వేరుశనగ ఉత్పత్తులను నాణ్యతతో దిగుబడి చేయించి వాటిని నేషనల్ సీడ్ కార్పొరేషన్‌కు అప్పగిస్తారు. నేషనల్ సీడ్ కార్పొరేషన్ విత్తనాల నాణ్యతను పరిశీలించి, ఆ తరువాత ఆమోదం ఇచ్చాక మార్కెట్‌లో విక్రయిస్తారు. ఈ విత్తనాలు నాణ్యతతో కూడి, దిగుబడి అధికంగా వచ్చినట్లయితే జిల్లాలో మరికొన్ని ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జాతీయ సీడ్ కార్పొరేషన్ ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. మొదటిసారిగా డిండిలో విత్తనోత్పత్తి కేంద్రం ఏర్పాటు కావడంతో ఆ ప్రాంత రైతులకు మరింత అవగాహన పెరగనుంది.

ప్రభుత్వపరంగా విత్తనోత్పత్తి కేంద్రం



జిల్లాలో ప్రభుత్వపరంగా అంటే వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో డిండి మండలంలో విత్తనోత్పత్తి కేంద్రం ఏర్పాటైంది. ఈ విత్తనోత్పత్తి కేంద్రం నుంచి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఈ యాసంగి నుంచి విత్తనోత్పత్తి జరగనుంది. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించడం ద్వారా అధిక దిగుబడులు సాధించే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. డిండి సీడ్‌ఫాంను రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలిపేలా వ్యవసాయశాఖ ప్రణాళికలు రూపొందించింది. తొలుత వరి, వేరుశనగ ఉత్పత్తిని చేయనున్నాం. ఆ తరువాత ఇతర పంటల విత్తనోత్పత్తి చేసి నేషనల్ సీడ్ కార్పొరేషన్‌కు అందించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగుతాం.

\- పి.శ్రవణ్‌కుమార్, జేడీఏ నల్లగొండ

దడ పుట్టిస్తున్న 'డీజే'



- నిషేదం ఉన్నా యథేచ్ఛగా వినియోగం
- వేడుకలు, ఫంక్షన్లలో తప్పనిసరిగా మారిన డీజే
- గణేష్ నవరాత్రులు, దుర్గామాత ఉత్సవాల్లో మోత
- అధిక శబ్దాలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయంటున్న వైద్య నిపుణులు
- ప్రేక్షకపాత్ర వహిస్తున్న అధికారులు, బెంబేలెత్తున్న ప్రజలు

భూదాన్‌పోచంపల్లి మండలం ముక్తాపూర్ గ్రామానికి చెందిన గొలనుకొండ మైసమ్మకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో భూదాన్‌పోచంపల్లిలోని ఆస్పత్రికి వచ్చింది. అయితే పక్కనే ఉన్న ఓ వేదికలో గ్రామ పండుగకు డీజే ఏర్పాటు చేశారు. ఆ డీజే శబ్దాలకు మైసమ్మ అస్వస్థతకు గురై మృతి చెందింది. అదే విధంగా మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన మెట్టు సత్తయ్య భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఓ రాజకీయ పార్టీ సభకు వెళ్లాడు. అక్కడ ఏర్పాటు చేసిన డీజే శబ్దాలకు కుప్పకూలి మృత్యువాత పడ్డాడు. ఈ ఘటనలు రెండూ అప్పట్లో చర్చనీయాంశంగా మారాయి.

పండుగలు, వివాహాది శుభకార్యాలు, రాజకీయ నాయకుల పుట్టిన రోజులు, అభిమాన నటుడి సినిమా విడుదల.. సందర్భం ఏదైనా సరే డీజే పాటలు సర్వసాధారణంగా మారాయి. చెవుల్లో బాంబులు పేలినట్లుండే ఈ డీజే పాటలు కొందరికి ఆనందం కలిగిస్తే మరికొందరికి చికాకును కలిగిస్తున్నాయి. గుండె జబ్బులు ఉన్నవారు, చిన్న పిల్లలు, గర్భిణులు డీజే సౌండ్ వింటే హడలెత్తిపోతున్నారు. ప్రతీ ఐదుగురిలో ఒకరికి డీజే శబ్దాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డీజేలపై పోలీసులు నిషేదం విధించినా.. ఇష్టారాజ్యంగా డీజేలు వాడుతున్నారు. రాజకీయ పలుకుబడి, అంగబలం, అర్థబలం ఉన్నవారు డీజేలను వినియోగిస్తుండటంతో అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికైనా డీజేలను పూర్తిస్థాయిలో నిషేధించాలని పలువురు కోరుతున్నారు.

\- భూదాన్‌పోచంపల్లి

శబ్దకాలుష్య దుష్పరిణామాలు

- హృదయ సంబంధ వ్యాధులు
- కరోనరీ, ఆర్టరీ వ్యాధులు
- పిల్లలు, వృద్ధుల్లో శాశ్వత వినికిడి లోపం
- చెవులు దెబ్బతినడం, నిద్రాభంగం
- పనితీరుపై దుష్ప్రభావం, అధిక రక్తపోటు
- పల్స్‌రేటు పెరగడం, గుండెపోటు, తలనొప్పి
- ఉత్పాదకత కోల్పోవడం, మానసిక ఒత్తిడి పెరగడం
- శ్వాస సంబంధిత ఇబ్బందులు
- ఆందోళన, చికాకు, ఏకాగ్రత లోపించడం, జ్ఞాపకశక్తి తగ్గడం



కాకా సేవలు మరువలేనివి

అదనపు కలెక్టర్ కే.గంగాధర్



కాకా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్లు గంగాధర్, బెన్‌షాలోమ్, అధికారులు

భువనగిరి (కలెక్టరేట్), అక్టోబరు 5: కార్మికులకోసం గడ్డం వెంకటస్వామి (కాకా) చేసిన సేవలు మరువలేనివని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కే. గంగాధర్ అన్నారు. మాజీ కేంద్ర మంత్రి,ఎంపీ గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళుర్పించారు. రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.బెన్‌షాలోమ్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జైపాల్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, డీపీవో సునంద,కలెక్టరేట్ ఏవోజగన్‌మోహన్ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో నలుగురు తహసీల్దార్లకు స్థానచలనం

భువనగిరి రూరల్, అక్టోబరు 5: జిల్లాలో నలుగురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. భువనగిరి తహసీల్దార్ ఎన్.అంజిరెడ్డిని ఆలేరుకు, ఆలేరు తహసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డిని కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా, భూదాన్‌పోచంపల్లి తహసీల్దార్ బి.శ్రీకాంత్‌రెడ్డిని భువనగిరి తహసీల్దార్‌గా, కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న మహేందర్‌రెడ్డిని భూదాన్‌పోచంపల్లి తహసీల్దార్‌గా బదిలీ చేసి ఉత్తర్వులు ఇచ్చారు.

మూసీ ప్రక్షాళన కాంగ్రెస్ ధ్యేయం

ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్, అక్టోబరు 5: మూసీని ప్రక్షాళనచేసి పూర్వ వైభవం తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలో రూ.9.80కోట్లతో సూరేపల్లి-చందుగానితండా, మొగ్దుంపల్లి-రామునిగుండ్ల తండా, గొల్లగూడెం-అనాజీపురం, చిన్నరావులపల్లి-తీనగానితండా రహదారుల నిర్మాణాలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. సుమారు మూడు దశాబ్దాల క్రితం స్వచ్ఛమైన నీటితో మూసీ ప్రవహించేదని, కాలక్రమంలో కాలుష్య కాసారంగా మారి ఆయకట్టు గ్రామాలు పూర్తిగా జలకాలుష్యంతో అల్లాడిపోతున్నాయన్నారు. మూసీని పూర్తిగా ప్రక్షాళనచేసి మంచి నీటి నదిగా మార్చి పూర్వ వైభవం తీసుకురావడకోసం సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. మూసీ కాల్వల విస్తరణ పనులు త్వరగా ప్రారంభించేలా కృషి చేస్తానన్నారు. అనంతరం పలు గ్రామాల్లోని దుర్గామాత మండపాలను సందర్శించి అన్నప్రసాదాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ అధికారులు, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రామాంజనేయులు గౌడ్, శ్యాంగౌడ్, పింగల్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, సత్తిరెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, బాల్‌రెడ్డి, నిఖిల్ రెడ్డి, బాలచందర్, ప్రభాకర్, గోపీనాయక్, బాలరాజు తదితరులున్నారు.

ప్యారారం గ్రామం దత్తత

» ఉస్మానియా మెడికల్ కళాశాల విద్యార్థుల దాతృత్వం » ఒకరికి మూడు ఇళ్ల చొప్పున దత్తత

బొమ్మలరామరం, అక్టోబరు 5: యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలం ప్యారారం గ్రామాన్ని ఉస్మానియా మెడికల్ కళాశాల విద్యార్థులు దత్తత తీసుకున్నారు. శనివారం ఉస్మానియా ఆస్పత్రి వైద్యులతోపాటు వైద్య కళాశాల 84 మంది విద్యార్థులు గ్రామానికి చేరుకొని, ఆద్యంతం పరిశీలించారు. అయితే ప్యారారం గ్రామంలో 279 ఇళ్లు ఉండగా, 1,159 మంది ప్రజలు ఉన్నారు. మూడు ఇళ్లకు ఒకరు చొప్పున మొత్తం గ్రామంలో ఇంటింటి సర్వేచేసి ఓపీ విభాగంలో అందరినీ పరీక్షించి, మందులు అందజేశారు. ప్రతీ నెలలో రెండో, నాలుగో శనివారం, మూడేళ్లపాటు దత్తత తీసుకొని వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. అయితే గ్రామస్థుల అందరి ఆరోగ్య సమాచారం దత్తత తీసుకున్న వైద్యుల వద్ద ఉంటుంది. ఇందులో ఎవరికైనా బీపీ, షుగర్, ఇతర వ్యాధులు ఉన్నా వాటికి వైద్యంతోపాటు ఇతర చికిత్సలను అందజేసేందుకు వారు చర్యలు తీసుకుంటారు. ప్యారారం గ్రామాన్ని ఉస్మానియా మెడికల్ కళాశాల విద్యార్థులు దత్తత తీసుకున్నందుకు మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉస్మానియా ఆస్పత్రి ప్రొఫెసర్ నీలిమ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పావని, మనీజా, రితిక పాల్గొన్నారు.

డిసెంబరు 9న పేదలకు పట్టాలు

- నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 5వేల ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపు
- భూ సమస్యల పరిష్కారానికే పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక
- రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, వేదికపై మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి

తిరుమలగిరి(సాగర్), అక్టోబరు 5: తిరుమలగిరి(సాగర్) మండలంలో 4వేల ఎకరాలకు అర్హులైన పేదలకు డిసెంబరు 9న పట్టాదారు పాస్‌పుస్తకాలను సీఎం రేవంత్‌రెడ్డి పంపిణీచేస్తారని రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి(సాగర్)లో అమలవుతున్న రెవెన్యూ పైలట్ ప్రాజెక్టుకు సంబంధించి రైతులు, అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరణి వల్ల రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అభద్రతా భావాన్ని తొలగించేందుకు రంగారెడ్డి జిల్లా యాచారం, జిల్లాలోని తిరుమలగిరి(సాగర్) మండలాల్లో పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేశామన్నారు. తిరుమలగిరి (సాగర్) మండలంలో 4,300 ఎకరాలకు సర్వే చేస్తే 1,300 ఎకరాల భూమి సేద్యంలో లేకున్నా అనర్హులు పట్టాలు పొందారని, గత ప్రభుత్వ అక్రమాలకు ఇది తార్కాణమన్నారు. ప్రభుత్వ భూములపై పేదలకు హక్కులను కల్పించే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకుపోతుందని, డిసెంబరు 9న సీఎం రేవంత్‌రెడ్డి ఇదే మండలంలో సుమారు 4వేల ఎకరాలకు అర్హులైన పేదలందరికి పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తారని హామీ ఇచ్చారు. అదేవిధంగా వచ్చే నెలాఖరులోపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు మొదటి విడతగా 3,500 ఇందిరమ్మ ఇళ్ల ఇస్తామన్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అభ్యర్థన మేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 5వేల ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గత కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి సర్టిఫికెట్లు లేక బ్యాంక్‌లో మార్ట్‌గేజ్‌లో ఉన్న వాటికి ప్రభుత్వమే విడిపించి లబ్ధిదారులకు శాశ్వతంగా సొంతమయ్యేలా రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లకు ఈ వేదిక నుంచి ఆదేశిస్తున్నట్లు తెలిపారు. అధికారం కోల్పోయిన తొమ్మిది నెలలకే బీఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని, వీరిని సామాన్య ప్రజలు గమనిస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, మండలంలో ప్రధానంగా ఎనిమిది గ్రామాల్లో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, అందులో మొత్తం 16,606 ఎకరాలకు 9,200 ఎకరాల భూసర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. నాగార్జునపేటతండాకు సంబంధించిన సర్వే నెం.12లో అక్కడి గిరిజనులకు 450 ఎకరాలకు డీ-ఫాం పట్టాలు అందజేశారని, కానీ సర్వే నెంబర్ల మధ్య హద్దులను నిర్ధారించక పోవడంతో సమస్య క్లిష్టంగా మారిందన్నారు. అదేవిధంగా కాందిశీకుల భూములకు సంబంధించి ఇప్పటివరకు 450 ఎకరాలకు సర్వే పూర్తయిందని, ఆ భూములకు సంబంధించి కాస్తులో ఉన్న రైతులకు హక్కులు ఎలా అందించాలనే విషయంలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. అనంతరం సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ, అసైన్‌మెంట్ కమిటీ ద్వారా ప్రభుత్వ భూములు సాగుచేస్తున్న వారికి, సాగర్ పునరావాస గ్రామాల రైతులకు ఫారెస్ట్, రెవెన్యూ సరిహద్దు సమస్యలను తేల్చి శాశ్వత పరిష్కారం లభించేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ, మండలంలో విభిన్న భూసమస్యలు ఉన్నందువల్లే సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని అభ్యర్థించిన మేరకు పైలట్ ప్రాజెక్టు మండలానికి కేటాయించారని అన్నారు. మండలంలో ఉన్న రైతులందరి సమస్యలు పరిష్కారమయ్యేలా చూసి త్వరలోనే పాస్‌పుస్తకాలను అందించాలని మంత్రిని కోరారు.

ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాట్లాడుతూ, మండలంలో ఎన్నో ఏళ్లుగా ఫారెస్ట్ భూములు సేద్యం చేస్తున్న రైతులకు ఆటంకం కలిగించేలా ఫారెస్ట్ అధికారుల చర్యలు లేకుండా చూడాలని అన్నారు. ఫారెస్ట్ భూముల సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత ఫారెస్ట్ అధికారులు సహకరించి భూ సమస్యలు లేని మండలంగా చూడాలని ఆయన సూచించారు. పైలెట్ ప్రాజెక్టు వల్ల మండలంలో రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఏకశిఖరవాసుడికి గిరిప్రదక్షిణ

భువనగిరి అర్బన్, అక్టోబరు 5: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా శనివారం గిరిప్రదక్షిణ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. వేకువజామున నుంచి గిరిప్రదక్షిణలో భక్తులు పాల్గొనగా వైకుంఠద్వారం వద్ద వేదమంత్రాల నడుమ ఆస్థాన విద్వాంసులచే మంగళవాయిద్యాలతో అర్చకులు హారతితో ఆలయ ఈవో ఏ.భాస్కర్‌రావు దంపతులు గిరిప్రదక్షిణ ప్రారంభించారు.వేకువజాము మూడు గంటల నుంచే గిరిప్రదక్షిణ భక్తులు చేశారు. కాగా అధికారికంగా ఉదయం 6.05గంటలకు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఈవో ప్రారంభించారు. గిరిప్రదక్షిణలో ఐదువేల మంది పాల్గొనట్లు ఈవో తెలిపారు.

స్వాతి నక్షత్రమే స్వామి జన్మనక్షత్రం

ప్రతి నెలా స్వాతి నక్షత్రం రోజున స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా ఇక్కడ గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్నారు. వైకుంఠ ద్వారం నుంచి కొండకు పశ్చిమ దిశలోని ప్రదక్షిణకు వెళ్లే దారిలో ఈవో, ఆలయ అధికారులతో పాటు భజన చేస్తూ గిరిప్రదక్షిణ చేశారు. ఈ దారిలో మునీశ్వరుడు యాదరుషీ ఆశీస్సులు భక్తులు పొందారు. కొండచుట్టు రెండున్నర కిలోమీటర్ల మేర 45నిమిషాల్లో ప్రదక్షిణ చేయగా సుమారు ఐదువేల మంది మధ్యాహ్నం (ఆరగింపు సమయం) 12 గంటలవరకు పాల్గొన్నారు.అనంతరం మెట్లమార్గంలో కొండెక్కి. కొంతమంది భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేకపూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.



గిరిప్రదక్షిణలో పాల్గొన్న భజన మండలి, భక్తులు

అష్టోత్తర శతఘటాభిషేక పూజలు

ఆలయంలో వేకువజామున అష్టోత్తర శతఘటాభిషేకం వైభవంగా నిర్వహించారు. అనంతరం నిత్యారాధనలు జరిపిన అర్చకస్వాములు ఉత్సవమూర్తులకు హారతి నివేదించారు. ముఖమండపంలో 108 కలశాలను పంచామృతాలతో నింపి పంచసూక్త పఠనాలతో హోమం అనంతరం అభిషేకించి తులసీదళాలతో సహస్రనామార్చనలు చేపట్టారు. అదేవిధంగా అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి 108 సువర్ణపుష్పాలతో అర్చించారు. సాయంత్రం స్వామివారిని దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,11.30,1.10,1.30,4.20,5.15,7.30,10.20,10.40 4DX: 2.20,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.05,10.20,12.25,12.50,3.50,4.10,6.50,7.10,10.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,11.15,2.50,6.25,7.25,10.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,10.05,12.35,1.00,1.40,3.30,4.10,7.05,7.25,7.45,10.40,11.00,11.20 4DX: 9.50,7.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.35,12.15,3.50,7.25,11.00
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 9.30,10.20,1.05,4.25,4.45,7.10,7.25,10.40,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 9.45,10.15,12.45,1.20,4.10,4.55,7.10,7.35,10.45,11.10
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 9.25,12.40,1.00,4.15,7.05,10.40,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.35,1.10,2.25,3.25,4.30,7.00,7.25,11.00 4DX: 9.40,10.00
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.10,12.45,7.15,7.25,4.35,10.40,11.00
PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,10.40
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి 10.05,12.15,1.40,3.50,4.20,7.45,10.35,11.20
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,11.00
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,11.55,2.50,3.30,6.25,7.05,10.00,10.40
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.45,11.45,2.20,5.55,6.55,9.30
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.45,11.15,12.15,2.20,2.50,3.50,5.55,6.25,7.25,9.30,10.00,11.00
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.15,12.05,2.50,3.40,6.25,7.15,10.00,10.50
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.55,11.45,2.20,3.20,5.55,6.55,9.30,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.30,12.45,1.15,4.10,7.35,11.00,11.20
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,9.30,12.55,4.20,7.45,10.35,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,12.45,4.10,7.35,11.00
సుధా - శాలిబండ 9.50,1.05,4.30,7.55,11.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,10.00,12.45,1.15,4.50,7.35,7.55,11.00,11.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 9.45,12.30,3.45,7.10,7.25,10.40
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.05,1.25,4.30,7.00,7.30,10.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,1.25,4.25,7.10,10.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.05,1.25,4.00,4.30,7.30,10.45
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.00,4.15,7.30,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.00,4.15,7.30,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.05,1.25,4.30,7.30,10.45
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.30,1.00,4.10,7.00,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సినీటౌన్ - మియాపూర్ 10.00,12.00,3.30,7.00,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,12.30,2.30,6.00,9.30,10.30
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.20,12.45,4.10,7.35,11.00
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.30,12.15,3.30,6.45,10.00
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 8.00,9.00,11.00,12.00,3.30,6.45,10.00
స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,1.00,4.30,7.00,10.30
టివోలి - సికింద్రాబాద్ 9.00,12.20,3.50,7.20,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,4.00,7.25,9.20,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.15,6.15,9.30
లక్ష్మికళ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,11.00,12.00,1.00,3.30,4.30,6.00,7.00,8.00,9.30,10.30,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.05,1.15,1.25,4.30,7.30,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 9.00,10.10,10.15,12.30,1.35,4.10,4.25,7.10,7.30,7.45,10.35,10.55,11.15

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,11.30,2.15,6.00,9.45
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.15,9.45
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.15,9.45
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 11.00,2.30,6.00,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.45,6.30,10.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,11.05,2.45,2.50,6.30,6.35,10.10,10.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.30,6.00,9.30
తార్నాకరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 10.45,2.00,5.45,9.15
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.30
సెన్సేషన్ సప్త్షైన్ - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.15,6.00,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 10.45,2.30,6.15,10.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.15
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.20,6.00,9.20
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.30,6.00,9.30
విమల్ 70 ఎ/సి - బాలానగర్ 11.20,3.00,6.40,10.20
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.20,3.00,6.40,10.20
మెట్రో 70 ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిపూజా 70 - సూరారం 11.15,2.45,6.00,9.15
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.30
శ్రీ కృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 10.45,2.15,5.45,9.15
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 10.45,2.15,6.00,9.45
రాఘవేంద్ర 70 - జీడీనగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30

హిందీ వర్షన్

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 6.30,10.15
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.15,2.30,6.00,9.15
సెన్సేషన్ సప్త్షైన్ 70 - ఖైరతాబాద్ 3.00pm
సాయిరాజ - ముషీరాబాద్ 11.00,2.30,6.00,9.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.20pm
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,6.10
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 3.20,10.30
సినీపోలీస్ మంత్రామాల్ - అత్తాపూర్ 9.45,1.00,4.25,7.50,11.15
సుధా - శాలిబండ 9.45,1.00,4.25,7.50,11.15
మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 4.30pm

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

MASS JATHARA



వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్22 ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య క.మం. - మహబూబాబాద్
దేవి 70 - జనగాం
భవాని 70 - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మరిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్య క.మం. - నెక్కొండ
తిరుమల 70 - పాలకుర్తి
నారాయణ 70 - హసన్‌పర్తి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
మోహన్ ఎ/సి - కె.సముద్రం
జయ డీలక్స్ - పరకాల
భారతీయ - వర్ధన్నపేట్
వెంకటేశ్వర - ఏటూరినగరం

ఖమ్మం
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
రఘు పి.పా - చెర్ల
వాసవి 70 - వైరా
బాలాజీ - దమ్మపేట్
శ్రీదుర్గ 70 - బోనకల్
వెంకటరమణ - తల్లాడ
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు
సాయిబాలాజీ - నేలకొండపల్లి

కరీంనగర్
మమత - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట

శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
రాజశ్రీ సినిమా - రాయికల్

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
SVC విజయ - నిజామాబాద్
గీత - నిజామాబాద్
PVR వేణు - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
బృందావన్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచుకుంద
సుదర్శన్ - భీంగల్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి 70 - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ టాకీస్ - నందిపేట
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస 70 - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట
శ్రీనివాస 70 - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరామ - మక్తల్
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
SVC వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస - కడ్తాల్
వనయాంబ - ముక్తిపాడ్

నల్గొండ
SVC నటరాజ్ - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
సత్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్

మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 - హాలియా
వెంకటేశ్వర - తిరుమలగిరి
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70ఎంఎం - మాల్
వెంకటరమణ - నేరేడుచర్ల
MRR సాయిరాం - పోచంపల్లి
సత్యనారాయణ - చండూర్
పద్మావతి పి.పా - దామరచర్ల
తారా సినిమా - మోత్కూర్

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జెన్నారం
శ్రీనివాస్ - చెన్నూర్
పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్

మెదక్
సినీమ్యాక్స్ 70 - మెదక్
బాలాజీ - సిద్దిపేట
సితార 70 - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
SVC తిరుమల - తాండూరు
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీ భవాని - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ
సాయిబాబా 70 - శంకర్‌పల్లి

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
మీరజ్ సినిమాస్ - రాయచూర్
చంద్రహాస్ - గంగావతి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
శివే 70 ఎ/సి - కొప్పల్
లక్ష్మి 70ఎంఎం - కర్టగి
లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
భరత్ ఎ/సి - దేవదుర్గ్
విజయ్ ఎ/సి - మస్కి
మారుతి ఎ/సి - కుస్టగి
అపర్ణ 70 - మాన్వి
ఎంపైర్ థియేటర్ - లింగసూర్

విజయదశమి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి
PVR ఎస్22 నోవు - మల్లాపూర్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయదశమి శుభాకాంక్షలతో
ఈనెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


మల్లికార్జున - కూకట్‌పల్లి (ఒక రోజు మాత్రమే)
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
తారకరామ ఎ/సి - కాచిగూడ
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్
తార్నాకరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
సంపూర్ణ 70 - వనస్థలిపురం
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
శ్రీసాయిపూజా 70 - సూరారం
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్

GLOBAL CINEMAS RELEASE

విజయదశమి శుభాకాంక్షలతో
ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR గలేరియా - పంజాగుట్ట | NOX జిఎస్ఎమ్ - మదీనగూడ

PVR ఎస్22 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్
PVR వేణుమాల్ - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల - మహబూబ్‌నగర్
రవితేజ ఎ/సి - కొరెపల్లి | లక్ష్మీశ్రీనివాస - మహబూబాబాద్ | లక్ష్మి ఎ/సి - తొర్రూర్ | శివం ఎ/సి - సిరిసిల్ల
వెంకటరామ - తల్లాడ | శ్రీరామ ఎ/సి - వనపర్తి | భువనేశ్వరి ఎ/సి - ఐజా | శ్రీనివాస - నర్సాపూర్
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ | తిరుమల ఎ/సి - గజ్వేల్ | రామకృష్ణ 70 - నాగర్‌కర్నూల్

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 2వ వారం

BLOCKBUSTER HIT




దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00
సెన్సేషన్ సప్త్షైన్ 70 - ఖైరతాబాద్ 3.00pm
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 2.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,4.25,10.45
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 9.50,1.00,4.20,7.45,10.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.15,7.50,11.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.20pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25,11.10
PVR గలేరియా - పంజాగుట్ట 4.30,11.05
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 1.10,11.10
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 1.00,11.10
PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 1.35pm
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి 7.50pm
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.40pm
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 7.30pm
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 7.15pm
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,7.30
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00,7.30
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.00,7.25
మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.10,11.15
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.50,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.25,11.15
సుధా - శాలిబండ 10.20pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.05,11.20
సత్యం - అమీర్‌పేట్ 10.05,1.05,7.35,10.45
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,1.20,4.25,7.40,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.25,4.30,7.35,10.40
సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.40,4.35,7.45,10.55
ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.25
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.40,7.30,10.45
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.20,4.25,7.35
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.40pm
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 4.00pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 4.00pm
సినీటౌన్ - మియాపూర్ 4.30pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.00pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,7.15
మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.30,10.45
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,1.30,8.00,10.55
స్కైమాల్ - సనత్‌నగర్ 1.00,7.00
టివోలి - సికింద్రాబాద్ 1.50,7.45
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50,7.45
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
షా షహెన్‌షా - చింతల్ 2.45pm
లక్ష్మీకళ - మూసాపేట్ 2.45,6.15,9.40
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.10,12.40,4.10,7.45,11.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.40
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.20,10.45

GLOBAL CINEMAS RELEASE

దడ పుట్టిస్తున్న 'డీజే'



డీజే (డిస్క్ జాకీ), టపాసుల వినియోగం నానాటికీ పెరిగిపోతోంది. ప్రతి ఏడాది శ్రుతిమించుతూ ప్రజల ప్రాణాలమీదకొస్తున్నా డీజేల శబ్దాలను కట్టడి చేయాలని అధికారులు భావించడం తప్ప ఆచరణలో విఫలమవుతున్నారు. కేవలం వినాయక చవితి ఉత్సవాల సందర్భంగానే కాకుండా మతపరమైన ర్యాలీలు, వేడుకల్లో ఎక్కువగా డీజేలను వినియోగిస్తున్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా దుర్గామాత ఉత్సవాల్లో డీజేలు హడలెత్తిస్తున్నాయి. దుర్గామాత, వినాయక విగ్రహాల ఆగమన, శోభాయాత్రల్లో డీజేలను ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీంతో శబ్ద కాలుష్య తీవ్రత పెరిగిపోతోంది. సాధారణంగా ఆరోగ్యవంతులు 45 నుంచి 55 డెసిబుల్స్ శబ్దాన్ని భరించగలరు. అంతకుమించి శబ్దం వింటే మానసిక ఆందోళన (టెన్షన్), అధిక రక్తపోటు(బీపీ), గుండెలయలో తేడా, నాడీ మండలంపై ఒత్తిడి వంటి సమస్యలు మొదలవుతాయని వైద్యాధికారులు చెబుతున్నారు. డీజేల వల్ల 100 నుంచి 140 డెసిబుల్స్ శబ్దం ఉత్పన్నమవుతుంది. దీనికి సమీపంలో గంట నుంచి రెండు గంటల వరకు ఉన్న వారు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. అప్పటికప్పుడు అవి బయటపడక పోయినా తర్వాత తీవ్ర సమస్యగా మారుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

- భూదాన్‌పోచంపల్లి

- శ్రుతి మించుతున్న శబ్దాలు
- వేడుకలు, ఫంక్షన్లలో తప్పనిసరిగా మారిన డీజే
- ప్రేక్షకపాత్ర వహిస్తున్న అధికారులు.. బెంబేలెత్తున్న ప్రజలు

ఆధునిక పట్టణాలు శబ్ద కాలుష్య కేంద్రాలుగా మారుతున్నాయి. శబ్ద తీవ్రతను కొలవడానికి డెసిబుల్ (డీబీ) అనే ప్రమాణాలను వినియోగిస్తారు. నివాస ప్రాంతాల్లో సాధారణంగా 50 డీబీల శబ్దస్థాయి ఉంటుంది. ఐక్యరాజ్యసమితి నిర్వచనం ప్రకారం.. 65 డెసిబుల్స్ శబ్దస్థాయి దాటితే శబ్ద కాలుష్యానికి దారిస్తుంది. శబ్ద తీవ్రత 85 డెసిబుల్స్ దాటితే హానికారక ప్రతికూల ప్రభావాన్ని చూపుతూ శబ్ద కాలుష్యానికి కారణమవుతోంది. దీర్ఘకాలం పాటు శబ్ద కాలుష్యం ప్రాంతాల్లో జీవించిన మానవులు, జంతువులు వినికిడి వ్యవస్థలు, సాధారణారోగ్యంపై తీవ్ర ప్రమాదకర ప్రభావాన్ని చూపుతోంది. పెళ్లిల్లు, జాతరలు, పూజలు, శుభ, అశుభ సామాజిక, మతపరమైన కార్యక్రమాల్లో అధిక శబ్దాలను వెదజల్లే డీజే మోతలతో మానవ, జంతు ఆరోగ్యాలపై సత్వరమే దుష్ప్రభావం కలుగుతోంది. డీజే మోతలను భరించలేక వెంటనే కుప్పకూలిపోయి ప్రాణాలను కోల్పోయిన సందర్భాలను అనేకంగా చూస్తున్నాం.

గర్భిణులపై తీవ్ర ప్రభావం

శబ్ద కాలుష్యం గర్భిణులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల వెల్లడించింది. గర్భధారణ తర్వాత 15 నుంచి 60 రోజులు వ్యవధిలో పిండంలో అంతర్గత అవయవాలు, కేంద్రనాడీ వ్యవస్థ ఏర్పడతాయి. ఇలాంటి సమయాల్లో గర్భిణులు 55 డెసిబుల్స్ కంటే ఎక్కువగా శబ్దాన్ని వింటే అంతర్గత అవయవాల ఏర్పాటు, కేంద్ర నాడీ వ్యవస్థలో లోపాలు తలెత్తే అవకాశం ఉంది. తల్లి ఎక్కువ శబ్ద కాలుష్యానికి గురైతే తల్లి రక్తనాళాలు సంకోచించి పిండానికి రక్త ప్రసరణ తగ్గుతుంది. పిండం ఎదుగుదల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ గర్భిణులు 55 డెసిబుల్స్ కంటే అధికంగా శబ్దం ఉండే ప్రదేశాలకు వెళ్లకూడదని వైద్యులు సూచిస్తున్నారు. ప్రస్తుతం వివిధ ఊరేగింపుల్లో వాడుతున్న డీజేలు 100 డెసిబుల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని సృష్టిస్తున్నాయి. ఈ డీజే శబ్దాల వల్ల కొంతమంది గుండెపోటుకు గురై మృతి చెందిన సందర్భాలూ లేకపోలేదు.

మితిమీరిన శబ్ద కాలుష్యం
ప్రాణాలకు ప్రమాదం



అధిక శబ్దాలను వెదజల్లే డీజే మోతలతో మానవ, జంతుఆరోగ్యాలపై సత్వరమే దుష్ప్రభావం కలుగుతుంది. డీజే శబ్దాలకు గుండె పోటుకు, చెవి పో టుకు గురయ్యే ప్రమాదం ఉంది. గుండె వేగంగా కొట్టుకోవడంతోపాటు మెదడుపై తీవ్ర ప్రభావం చూపడం, స్ట్రోక్‌లు, మానసిక కల్లోలం, , భయం, ఆందోళనలు కలుగుతాయి. అనేక రకాల అనారోగ్యాలకు దారి తీస్తుంది. కేవలం మానవులకే కాదు డీజే మోతలు వన్య ప్రాణులు, సాధు జంతువులు కూడా తీవ్ర అనారోగ్యానికి కారణం అవుతాయి. డీజేలపై నిషేదం విధించి అధిక శబ్దాలను అరికట్టాల్సిన అవసరం ఉంది.

- కె గోవర్ధన్‌రెడ్డి, ప్రముఖ వైద్య నిపుణులు

డీజే వినియోగంపై నిషేదం



ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మ తపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ వినియోగంపై నిషేదం విధిస్తూ సీపీ సుదీర్‌బాబు ఉత్తర్వులు జారీచేశారు.డీజేల నుంచి అధిక డెసిబుల్స్‌తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా అనేక ప్రమాదాలు ఉండడంతోపా టు చిన్న పిల్లలు, వృద్ధులకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు కలుగుతాయి. గుండె సంబంధ వ్యాధులు ప్రబలేవీలుంది. డీజే సౌండ్లు, యాంప్లిఫ్లయర్స్ బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేదించాం. ఉత్తర్వులు అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా ఉంటుంది.

- కంచర్ల భాస్కర్‌రెడ్డి, ఎస్‌ఐ, భూదాన్‌పోచంపల్లి

డీజేలపై .. పట్టింపు లేదు

డీజేలు, లౌడ్ స్పీకర్లపై నిషేదం ఉన్నా అమలు చేయడంలో అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. వీటిని ఎక్కువగా పెళ్లిళ్ల, సామూహిక ఉత్సవాలు, వినాయకచవితి, బతుకమ్మ సంబరాలు, దసరా ఉత్సవాలు, దుర్గామాత ఉత్సవాల్లో ఎక్కువగా వాడుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లోని నాయకుల నుంచి ఒత్తిళ్ల రావడంతో పోలీసులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇక చందాలతో నిర్వహించే సామూహిక కార్యక్రమాలకు డీజేలకు, టపాసులకు ఎక్కువ ఖర్చు పెడుతుండటం ఆందోళన కలిగించే అంశం. ప్రధాన రోడ్లపై అధిక శబ్దాన్నిచ్చే టపాసులు కాల్చడం పరిపాటిగా మారింది. అనుమతులు లేకున్నా పల్లె నుంచి పట్నం దాకా అన్నిచోట్ల డీజేలు, టపాసుల వాడకం పెరుగుతోంది. వీటిని నియంత్రించలేక పోలీసులు చేతులెత్తేస్తున్నారని సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.



వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి



గణేష్(ఫైల్)

ఆలేరు రూరల్, అక్టోబరు 5 : యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఎస్‌ఐ రజినికర్ తెలిపిన వివరాల ప్రకారం రాజాపేట మండలం సోమారం గ్రామా నికి చెందిన తమ్మడి హరి గణేష్(30) కొంతకాలంగా హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో నివాసముంటూ డీజే ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం స్వగ్రామంలో నాయినమ్మ నెల మాశికం ఉం డడంతో వచ్చాడు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో తన బైక్‌పై హైదరాబాద్‌కు వెళ్తుండగా ఆలేరులోని హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై సాయిబాబా గుడి వద్దకు రాగానే హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వెళ్తున్న వరంగల్-1 డిపోకు చెందిన గరుడ టీఎస్ 08జెడ్ 0200 బస్సు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. హరిగణేష్‌కు వివాహం కాలేదు. తల్లిదండ్రులతో పాటు ముగ్గురు చెల్లెళ్ల ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరులోని పీహెచ్‌సీకి తరలించామన్నారు.

కారు పల్టీ ఘటనలో ఒకరు..



రవీందర్‌గౌడ్(ఫైల్)

మద్దిరాల: కారు పల్టీ కొట్టిన ఘట నలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామశివారులో జరిగింది. స్థానికులు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీను తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బత్తిని రవీందర్‌గౌడ్ (55) బోరు బండి వాహనాన్ని నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడు. బోరు బండి మరమ్మతుకు గురికావడంతో పనిముట్ల కోసం మహబూబాబాద్ నుంచి హైదరాబాద్‌కు కారులో రవీందర్‌గౌడ్‌తో పాటు సత్తయ్య, రమేష్, రాంసింగ్ కూడా బయలుదేరారు. మార్గమధ్యలో మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామశివారులోని సూర్యాపేట-జనగాం(365)జాతీయ రహదారిపై ఒక్కసారిగా గాలి, వర్షం రావడంతో ప్రమాదవశాత్తు కారు అదుపు పల్టీ కొట్టింది. ప్రమాదంలో రవీందర్‌గౌడ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సత్తయ్య, రమేష్, రాంసింగ్‌కు స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రవీందర్‌గౌడ్‌కు భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రవీందర్‌గౌడ్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమారుడు అజయ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ..

అనంతగిరి : సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అశోక్‌నగర్ గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతిచెందినట్లు ఎస్‌ఐ నవీన్‌కుమార్ తెలిపారు. అశోక్‌నగర్ గ్రామానికి చెందిన బత్తుల కోటేశ్వరరావు, చల్ల బాలాజీ(27) ఇరువురూ కోదాడ నుంచి బైక్‌పై ఇంటికి వెళ్తున్నారు. సనా కళాశాల వద్ద బైక్ అదుపుతప్పి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ బాలాజీ మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. బైక్ నడుపుతున్న కోటేశ్వరరావుకు కూడా తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. బాలాజీ బావ కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అకస్మాత్తుగా డోర్ తీయడంతో..



శంకరయ్య(ఫైల్)

చౌటుప్పల్ రూరల్ : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ పరిధి హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు. సీఐ మన్మథరావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పంతంగి గ్రామానికి చెందిన తుర్కపల్లి శంకరయ్య(65) బైక్‌పై చౌటుప్పల్‌కు వచ్చి స్వగ్రామానికి వెళ్తున్నాడు. రోడ్డుపై నిలిచి ఉన్న కారు డోరు అకస్మాత్తుగా తీయడంతో డోరు ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయలకు గురైన శంకరయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వృద్ధురాలిని ఢీకొట్టిన సూర్యాపేట అదనపు కలెక్టర్ కారు

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 5: జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జాతీయరహదారి క్రాస్ చేస్తున్న మహిళను శనివారం సూర్యాపేట అదనపు కలెక్టర్ బీ.ఎస్. లత కారు ఢీకొట్టింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇప్పగూడెం గ్రామానికి చెందిన గంగారపు సరోజన కొన్నిరోజుల క్రితం జనగామలో నివాసముంటున్న కుమారుడి వద్దకు వెళ్లింది. తిరిగి ఇప్పగూడెం వెళ్లే క్రమంలో జనగామ నుంచి బస్సులో వచ్చి ఘన్‌పూర్ బస్టాండ్‌కు ఎదురుగా జనగామ- హనుమకొండ రహదారిపై బస్సు దిగింది. ఘన్‌పూర్ బస్టాండ్‌లోకి వెళ్లేందుకు గాను రహదారి దాటుతుండగా జనగామ నుంచి హనుమకొండ వైపు వెళుతున్న సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత కారు ఆమెను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన సరోజనను స్థానికులు 108వాహనంలో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. కాగా బాధితురాలి వెంట అదనపు కలెక్టర్ వరంగల్ ఎంజీఎంకు వెళ్లారు. ప్రస్తుతం వృద్ధురాలి ఆరో గ్యం నిలకడగా ఉన్నట్లు తెలిసింది. ఘటనపై సీఐ జి.వేణును వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.



108 వాహనంలో సరోజన

ఇరు కుటుంబాలను కుంగదీసిన మృత్యువు



వెంకటయ్య(ఫైల్)

మోత్కూరు, అక్టోబరు 5: బంధుత్వంతోపాటు స్నేహబంధం కూడా పెనవేసుకున్న ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడగా, ఒకరిని విడిచి మరొకరు ఉండలేరనట్టు రెండో వ్యక్తి కూడా 24 గంటలైనా గడవక ముందే మరో ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన మన్నె వెంకటయ్య(55), నార్కట్‌పల్లి మండలం తొండ్లాయికి చెందిన చల్ల సైదులు(50) వరుసకు బావ, బామ్మరుదులు, అంతకు మించి మంచి స్నేహితులు. చల్ల సైదులు రెండు రోజులు ఉండి పోదువురా.. అని వెంకటయ్యను తన ఇంటికి ఆహ్వానించగా, వెంకటయ్య ఈ నెల 3న చల్ల సైదులు ఇంటికి వెళ్లాడు. అతడితో ఒక రోజు గడిపి ఈ నెల 4న ఆ ఊరి పక్కనే ఉన్న నక్కపల్లిలోని చెల్లెలు ఇంటికి వెళ్లాడు. అక్కడ సాయంత్రం వరకు ఉండి ఇంటికి బయలు దేరుతానని చెప్పగా చీకటి అవుతోంది, రేపు ఉదయం వెళ్లొచ్చులే, అని చెల్లి బైక్ తాళం చెవి దాచిపెట్టింది. అయినా అతను వినకుండా తాళం చెవి వెతుక్కుని బైక్‌పై స్వగ్రామమైన కొండాపురానికి వెళ్తూ రాత్రి అనాజిపురం చెరువుకట్టపై బైక్ అదుపుతప్పి కిందపడి అడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఆస్పత్రికి తరలించారు. పంచనామా ముగిసిన అనంతరం ఈ నెల 5న ఉదయం వెంకటయ్య మృతదేహాన్ని కొండాపురం తీసుకొచ్చి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. తొండ్లాయికి చెందిన సైదులు తనకు గొర్రెలు ఉండటంతో భార్య, కుమార్తెను వెంకటయ్య అంత్యక్రియలకు పంపాడు. వెంకటయ్య మృతదేహాన్ని పాడెపై పెట్టి అంత్యక్రియలు నిర్వహించడానికి తీసుకెళ్లడానికి ఇంటి నుంచి బయలు దేరగానే, చల్ల సైదులు చెట్టుపై నుంచి చెరువులోపడి మృతి చెందాడన్న వార్త వారికి చేరింది. గొర్రెలకు మండ కొట్టడానికి చెరువు అంచున ఉన్న చెట్టు ఎక్కిన సైదులు ప్రమాదవశాత్తు జారి చెరువులో పడి మృతి చెందాడు. అతని మరణ వార్త తెలియగానే భార్య, కూతురుతోపాటు పలువురు బంధవులు వెంకటయ్య అంత్యక్రియల్లో పాల్గొనకుండానే వెళ్లిపోయారు. బంధుత్వంతోపాటు స్నేహంగా ఉండే వెంకటయ్య, సైదులు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో మృతువు కూడా వారిని విడదీయలేక పోయిందంటున్నారు. వెంకటయ్యకు భార్య ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉండగా, సైదులుకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. వారి మృతితో రెండు గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

పొరపాట్లు లేకుండా డిజిటల్ సర్వే చేపట్టాలి



మహదేవ్‌పూర్‌లో డిజిటల్ సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో అమరేందర్

బీబీనగర్, అక్టోబరు 5 : ఫ్యామిలీ డిజిటల్ సర్వేను పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని ఆర్డీవో అమరేందర్ అధికారులకు సూచించారు. మండలంలోని మహదేవ్‌పూర్‌లో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వేను శనివారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం డిజిటల్ కార్డులను తీసుకొస్తుందన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీధర్ ఉన్నారు.

డిజిటల్ కార్డు సర్వేకు సహకరించాలి

భువనగిరి టౌన్ : డిజిటల్‌కార్డు సర్వేకు ప్రజలు సహకరించాలని మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. భువనగిరి మునిసిపల్ 15వ వార్డులో కొనసాగుతున్న సర్వేను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్ నాజియా రెహమాన్ పాల్గొన్నారు.

వలిగొండ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఖరారు

వలిగొండ, అక్టోబర్ 5 : వ్యవసాయ మార్కెట్ కమిటీ వలిగొండ, కేంద్ర కార్యాలయం(రామన్నపేట)కొత్త పాలకవర్గం ఖరారైయింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని అక్కంపెల్లి గ్రామానికి చెందిన భూక్యా బీమానాయక్ చైర్మన్‌గా, రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన సిరిగిరెడ్డి మల్లారెడ్డి వైస్ చైర్మ న్‌గా ప్రకటించింది. మరో 16 మంది సభ్యులు వారిలో గుండు ధనయ్య, జక్క దామో దర్‌రెడ్డి, రాచమల్ల తిరుపతయ్య, జూకంటి శివమ్మ, ఉక్కుర్తి చంద్రయ్య, బోగిని యాదయ్య, గగ్గెనపల్లి నరేందర్‌రెడ్డి, దిండిగల్ల సత్యయ్య, కర్నాటి లింగస్వామి, పెద్ద గోని వెంకటేశం, తౌటం నరహరి, నాగెళ్లి కృష్ణమూర్తి, వలిగొండ పీఏసీసీ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ భువనగిరి స్పెషల్ ఆఫీసర్ సభ్యు లుగా ఖయ్యారు.

ఐటీఐల్లో ప్రవేశానికి దరఖాస్తులు

భువనగిరి(కలెక్టరేట్) అక్టోబర్ 5: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో 6వ విడత ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు భువనగిరి ప్రభుత్వ ఐటీఐ కాళశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 8, 10వ తరగతి ఉత్తీర్ణులై ఆసక్తి గల వారు 2024-26 సంవత్సరానికి గా ను ఈనెల 5 నుంచి ఈనెల 9వ ఉదయం 11గంటల లోగా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేస కొని ఒరిజనల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ జిరాక్స్‌తో హాజరుకావాలని సూచించారు.

ఆలేరుకు కాళేశ్వరం జలాలు అందించిన ఘనత కేసీఆర్‌దే

▸▸ *మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్*

ఆలేరు రూరల్, అక్టోబరు 5 : కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ఆలేరు ప్రజలకు సాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు,మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ దగా అని మాయఅని మునిగి పోతుందని సీఎం చెప్పడం సరైంది కాదన్నారు. ఆ ప్రాజెక్ట్ ద్వారాని మల్లన్నసాగర్‌కు గంధమల్ల ద్వారా ఆలేరు బిక్కేరు వాగులోకి నీరు వస్తుందన్నారు. గోదావరి ఉప్పొంగుతున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పటిష్టంగా ఉందని అసత్య ఆరోపణలు చేసి సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కేసీఆర్‌కు ఆలేరు ప్రజలు రుణపడి ఉన్నారని రైతాంగం మొత్తం ఆనందంలో ఉందని ఆలేరు ప్రజల తరఫున కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

ఇంటి పన్ను వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

బీబీనగర్, అక్టోబరు 5 : ఆస్తి, ఇంటి పన్ను చెల్లించిన వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని రైతు సంఘం జిల్లా కార్య దర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం బీబీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట స్థానికులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, లెప్రసీ కాలనీ, రంగాపూర్‌లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకుని గత కొన్నేళ్లుగా ఇంటి పన్నులు చెల్లిస్తున్నప్పటికీ అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు సతీష్, శ్రీశైలం, నవీన్, సురేందర్, స్వప్న, రాజమ్మ తదితరులున్నారు.

వ్యవసాయ బావుల వద్ద కేబుల్ వైర్ చోరీ

రామన్నపేట, అక్టోబరు 5 : ఇంద్రపాలనగరం వ్యవసాయ బావుల వద్ద శుక్రవారం రాత్రి పెద్ద ఎత్తున కాపర్ వైరు చోరీ అయ్యింది. గ్రామానికి చెందిన సుమారు 50 మంది రైతుల కాపర్ వైరు స్టాటర్ నుంచి బోరు బోటారు వరకు కట్ చేసి ఎత్తు కెళ్లారు. ఉదయం రైతులు వెళ్లి మోటార్లు నడవడం లేదని చూడగా కేబుల్ వైర్లు లేకపోవడంతో కాపర్ వైర్ దొంగలించినట్లు గుర్తించారు. నాలుగు నెలల నుంచి ఇప్పటివరకు మూడు పర్యాయాలు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని బాధిత రైతులు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించకోవడం లేదన్నారు. తమ చేతికొచ్చిన పంట ఎండిపోయే స్థితికి చేరాయని రైతులు తెలిపారు. ఈ విషయమై పోలీసులను ప్రశ్నించగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మునుగోడు అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రాధాన్యం

సంస్థాన్ నారాయణపురం, అక్టోబరు 5 : మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య అన్నారు. మండలంలోని చిల్లాపురం ,లచ్చమ్మ గూడెం, కొర్ర తండా, డాకుతండా గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఆ పార్టీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కరెంటోతు శ్రీనివాస్, నాయకులు బుజ్జి, మందుగుల బాలకృష్ణ పాల్గొన్నారు.

కిరాణ దుకాణంలో మద్యం పట్టివేత

యాదగిరిగుట్ట రూరల్, అక్టోబరు 5 : యాదగిరిగుట్ట , పాతగుట్ట ప్రాంతాల్లో శనివారం పోలీసులు కిరాణ దుకాణాలను తనిఖీ చేయగా మద్యం పట్టుకున్నారు. సీఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్ట రోడ్డు సమీపంలో గల కిరాణం దుకాణంలో 13.485 లీటర్ల మద్యం, పాతగుట్టలోని కిరాణం దుకాణంలో 5.16 లీటర్ల మద్యాన్ని పట్టుకుని యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

అన్నపూర్ణాదేవిగా దుర్గామాత

రాజాపేట, అక్టోబరు 5: ప్రజలందరూ దుర్గమ్మ దయతో సుఖ సంతోషాలతో ఉండి ఐక్యంగా పండుగలు జరుపుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కోరారు. రాజాపేట మండలంలోని రాజాపేట, రేణికుంట, గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహాల వద్ద శనివారం ఆయన పూజలు చేశారు. అనంతరం అన్నదానం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకు లు మహేందర్‌గౌడ్, పెంటయ్య కాళిదాసు, హరిబాబు, వెంకటే ష్, తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : దుర్గామాత మండపాల్లో అమ్మవారు శనివారం అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బీబీనగర్ టీచర్స్ కాలనీ, రాఘవాపురం గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పూజలు చేశారు. ఈసందర్భంగా అన్న ప్రసాదాలను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు గౌడ్, నరేందర్ రెడ్డి, శ్యాంగౌడ్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ గౌడ్ , ప్రవీణ్, పెంటయ్య గౌడ్, రఘు, ప్రభాకర్, శ్రీకాంత్ తదితరులున్నారు.

చౌటుప్పల్ టౌన్ : స్థానిక భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో శనివారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, చౌటుప్పల్ పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, అన్నదాతలు ప్రభుత్వ వైద్యాధికారి శ్వేతాప్రియాంక, ప్రియాంక ఆసుపత్రి ఎండీ మూల సుధీర్, కౌన్సిలర్ జి. లక్ష్మణ్, జీపీ మాజీ వార్డు సభ్యులు బత్తుల విప్లవ్ కుమార్, కాంగ్రెస్ పట్టణ ఇన్‌చార్జి మొగుదాల రమేష్, ఉత్సవ నిర్వాహకులు ఓరుగంటి రాజేందర్, మహేందర్, ఊడుగు వెంకటేశ్‌పాల్గొన్నారు.



రాజాపేట మండలం రేణికుంటలో దుర్గామాత పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, నాయకులు

ఆత్మకూరు(ఎం): దేవి శరన్నవరాత్రుల మహోత్సవంలో బాగంగా దుర్గామాత శనివారం అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా మహిళా భక్తులు అమ్మవారికి కుంకుమార్చన చేశారు.

వలిగొండ : మండల కేంద్రంలో హరిహరత్రిశక్తి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. త్రిశక్తులకు వేకువజామున పంచామృతలతో అభిషేకాలు, అర్చనలు జరిపారు. కార్యక్రమంలో భిన్నూరి గోపాలకృష్ణ, కమలాకరశర్మ, మనోహరి, అనురాధ, అర్చకులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని మద్దెలమ్మఆలయంలోని దుర్గామాత ఉత్సవాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యనారాయణ పాల్గొని పూజలు నిర్వహించారు.



బీబీనగర్‌లో దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



చౌటుప్పల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్యాధికారి శ్వేతా ప్రియాంక, సుధీర్ దంపతులు

నిత్యావసరాల ధరలను తగ్గించాలి : సీపీఎం

ఆత్మకూరు(ఎం) అక్టోబరు 5: పెట్రోల్, డీజిల్ నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. మండలంలోని కూరెళ్ల గ్రామంలో శనివారం నిర్వహించిన ఆ పార్టీ గ్రామ మహాసభలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆరోపించారు. మండలంలోని రహీంఖాన్ పేట నుంచి నర్సాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మించాలని, భీమలింగం కాల్వ ద్వారా మూసీ నీటికి బదులు గోదావరి నీళ్ల రప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కూరెళ్ల సీపీఎం గ్రామశాఖ కార్యదర్శిగా తుమ్మలగూడెం యాదయ్య, సహాయ కార్యదర్శిగా జక్కుల రమేష్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం, నాయకులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో చెరువులను నింపాలి

వలిగొండ : గోదావరి జలాలతో టేకులసోమారం చెరువును నింపాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యవర్గ సభ్యులు చీర్క శ్రీశైలంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆ గ్రామంలో సీపీఎం గ్రామశాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టేకులసామారం గ్రామం పైభాగం నుచి కాళేశ్వరం బస్వాపూర్ ప్రాజెక్టు చెందిన కాల్వ వెళ్తుందని ఈ కాల్వకు తూమును ఏర్పాటు చేసి చెరువును నీటితో నింపాలన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు నర్సిరెడ్డి, శంకరయ్య, గోపాల్ పాల్గొన్నారు.

వడ్డెరి మఠం అభివృద్ధికి నిధులు కేటాయించాలి



కొలనుపాకలో మాట్లాడుతున్న శివరాత్రి ఐలుమల్లు

ఆలేరు రూరల్, అక్టోబరు 5 : కొలనుపాకలో గల వడ్డెరి మఠం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని వడ్డెరి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఐలుమల్లు అన్నారు. మండలంలోని కొలనుపాకలో గల నక్క నారాయణ, వడ్డెర మఠంలో శనివారం ఆయన పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ మఠానికి వెయ్యి ఏళ్ల చరిత్ర ఉందని ఎవరూ పట్టించుకోకపోవడంతో నిరాదరణకు గురైందన్నారు. మఠం అభివృద్ధి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మం త్రులు సహకరించాలని కోరారు. సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర, జిల్లా మండల నాయకులు పీట్ల మల్లేష్, దేవరాజు వెంకటయ్య, సురేష్, మహేష్, నర్సింహులు, నీలయ్య, ఎల్లయ్య ఉన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరించాలని వినతి

మోత్కూరు, అక్టోబరు 5: మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్క రించాలని కోరుతూ శనివారం ఆ కాలనీ వాసులు శుక్రవారం మునిసిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి, కమిషనర్ సి.శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. తమ కాలనీలో గతంలో ఇళ్లు తక్కువగా ఉండటంతో ఒక బోరు నీరు సరిపోయేదని, ఇప్పుడు ఇళ్లు పెరిగినందున కాలనీలో రెండో బోరు నుంచి కూడా కాలనీకి మంచినీరు అందించాలని, పందులు కాలనీలో బురద గుంటలు చేయడం వల్ల దోమలు పెరిగి కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్నామని పేర్కొన్నారు. అలాగే పందులు, కోతుల బెడద నివారించాలని వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో డి.వెంకన్న, సీహెచ్.నరేష్, విద్యా సాగర్‌రెడ్డి, వై.అమరేందర్‌రెడ్డి, కె.నర్స య్య, శ్రీనివాస్, పి.రమేష్, జి.మల్లేష్ పాల్గొన్నారు.



సర్టిఫికెట్ల పరిశీలనను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ హనుమంతు కె జెండగే

డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి

▸▸ *45 మంది అభ్యర్థుల గైర్హాజరు*

▸▸ *20 మంది అభ్యర్థులకు రిమార్క్స్*

భువనగిరి టౌన్, అక్టోబరు 5 : డీఎస్సీ 2024 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన యాదాద్రి భువనగిరి జిల్లాలో శనివారంతో పూర్తయ్యింది. వివిధ కేటగిరీలలో 277 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి డీఎస్సీ పరీక్ష ఫలితాల ఆధారంగా ఎంపిక చేసిన 672 మందికి 627 మంది హాజరు కాగా 45 మంది గైర్హాజరయ్యారు. అయితే సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైన అభ్యర్థుల కోర్టుకేసులు, నిబంధనలకు మేరకు విద్యార్హతలు, సర్టిఫికెట్లు లేకపోవడంతో పాటు పలు ఇతర కారణాలతో సుమారు 20 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన అధికారులు రిమార్కులు రాసినట్లు తెలుస్తున్నది. అలాగే పలు కేటగిరీలలో పోస్టులకు సరిపడా బీసీ-సీ, మానసిక వికలాంగులు(ఎంఆర్), మాజీ సైనికుల కోటాలో అభ్యర్థులు లేరు. దాంతో ఆ కేటగిరీల్లో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉండే అవకాశాలు ఉన్నాయి. సర్టిఫికెట్ల పరిశీలన తుది నివేదికను రాష్ట్ర విద్యా శాఖకు జిల్లా అధికారులు నివేదించారు. సోమవారం ఎంపిక జాబితాను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. దీంతో అభ్యర్థులు ఉత్కంఠకు గురవుతున్నట్లు ప్రచారం అవుతున్నది. కలెక్టర్ హనుమంతు కెజెండగే సర్టిఫికెట్ల పరిశీలనను పర్యవేక్షించారు. జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో సర్టిఫి కెట్ల పరిశీలన కొనసాగింది.

వంట మనుషుల పోస్టుకు దరఖాస్తులు

చౌటుప్పల్ టౌన్, అక్టోబరు 5 : చౌటుప్పల్ పట్టణంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లోని బాలికల వసతి గృహంలో పని చేసేందుకు మహిళలను నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో దుర్గారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 నుంచి 8 వరకు కార్యాలయ వేళల్లో స్థానిక కస్తూర్బా బాలి కల విద్యాలయంలో అర్హత గల అభ్యర్థుల దరఖాస్తులను అందజేయాలని పేర్కొన్నారు. హెడ్ కుక్, ఇద్దరు అసిస్టెంట్‌కుక్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మోత్కూరు : మోత్కూరు కస్తూర్బా పాఠశాల (కేజీబీవీ)లో సహాయ వంట మనిషి (అసిస్టెంటు కుక్) పోస్టు ఒకటి ఖాళీగా ఉందని ఎంఈవో గోపాల్‌రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా భర్తీ చేయనున్నట్లు, ఏడో తరగతి ఉత్తీర్ణులై, 18 నుంచి 45 ఏళ్ల లోపు వయస్సు వారు అర్హులని సూచించారు. ఆసక్తి గల వారు ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 8 సాయంత్రం 5 గంటల లోపు కేజీబీవీ కార్యాలయంలో తమ దరఖాస్తు అందజేయాలన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శ

అడ్డగూడూరు, అక్టోబరు 5 : మండలంలోని డి.రాపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముక్కాముల నర్సయ్య సతీమణి సోమేశ్వరి(47) అనారోగ్యంతో మృతిచెందారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శనివారం మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు లింగాల నర్సిరెడ్డి పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మిషన్ భగీరథ నీరు స్వచ్ఛమైనవి : ఎస్ఈ కృష్ణయ్య

మోత్కూరు, అక్టోబరు 5: ప్రభుత్వం అందిస్తున్న మిషన్ భగీరథ నీరు స్వచ్ఛమైనదని, ప్రజలు ఆ నీటినే తాగాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కృష్ణయ్య అన్నారు. మోత్కూరు, అడ్డగూడూరు మండలాల గ్రామాల నీటి సహాయకులకు మోత్కూరు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన నాలుగు రోజుల శిక్షణ ముగింపు సమావేశంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్వోప్లాంట్ల నీరు, బాటిళ్లలోని నీటి కన్నా భగీరథ నీటితో కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు రావన్నారు. శిక్షణ పొందిన నీటి సహాయకులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఈఈ కరుణాకర్, ఏఈ అనూష, టీవోటీ రాజన్న, ఎంపీడీవో ఎండీ నిరంజన్ పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

వలిగొండ : మంచినీటి సహాయకులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని మిషన్ భగీరథ చీఫ్ లలిత తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కొనసా గుతున్న గ్రామీణ మంచినీటి సహాయకులు శిక్షణ ముగిసింది. చివరిరోజున హ్యాండ్ పంపుపై అవగాహన కల్పించారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ చీఫ్ లలిత శిక్షకులకు తగిన సూచనలు అందజేశారు. కార్యక్రమంలోఎంపీడీవో జితేందర్‌రెడ్డి, ఎంపీవో కేదారేశ్వర, డీఈఈ ప్రశాంత్‌కుమార్, అరుణ కుమారి, ఏఈఎస్ మహేష్, శ్రీలత పాల్గొన్నారు.

లోక కల్యాణార్థమే అభిషేక హోమ పూజలు

భువనగిరి రూరల్, అక్టోబరు 5 : లోక కల్యాణార్థమే అభిషేక హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు సిద్ధగురు రమణానంద మహర్షి అన్నారు. శనివారం భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి రమణేశ్వరంలో శివశక్తి శిర్డీసాయి అను గ్రహ పీఠంలో అభిషేక హోమ పూజలను భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఈసందర్భంగా బంగారు, స్ఫటిక, నాగేంద్ర, శివలింగాల సన్నిధిలలో 166 చక్రాలను ప్రతిష్ఠించారు. విశ్వశక్తిని ఆశ్రమంలో స్థాపిస్తే ఈ ప్రదేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ప్రశాంతంగా జీవిస్తారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అర్హులైన ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు కావాలి

భువనగిరి టౌన్, అక్టోబర్ 5 : అర్హులైన ఉపాధ్యాయులు, లెక్చరర్లు ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ కళాశాలలో నిర్వహి ంచిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరుగా నమోదుపై అవగాహనకల్పించారు. బాలయ్య, కుమారస్వామి,వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వాగ్దానాలు అమలు చేయాలని వినతి

మోత్కూరు, అక్టోబరు 5 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం మోత్కూరు తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం మూడు విడతలు ప్రకటించిన రుణమాఫీ సుమారు 40 శాతం మంది రైతులకే వర్తించిందని పేర్కొన్నారు. అర్హులందరికీ రుణమాఫీ చేయాలని, రైతు భరోసా ఇవ్వాలని, అన్ని రకాల ధాన్యానికి రూ.500 బోనస్ అందించాలని, రైతు బీమా వర్తింప జేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు పోచం సోమయ్య, గౌరు శ్రీనివాస్, చేకూరి మల్లేష్, ఎడ్ల రాము, సత్యనారాయణ, మనోహర్ పాల్గొన్నారు.

వెంకటస్వామికి ఘన నివాళి



మోత్కూరులో వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ కవిత

భువనగిరిటౌన్/ రాజాపేట/మోత్కూరు అక్టో బరు 5 : మాజీ కేంద్ర మంత్రి, ప్రముఖ పారిశ్రామికవేత్త గడ్డం వెంకట స్వామి జయంతిని శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. భువనగిరి, మోత్కూరు మునిసిపల్ కార్యాలయాల్లో, రాజాపేట ఎంపీడీఓ, తాసీల్దార్ కార్యాలయాల్లో వెంటకస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. భువనగిరిలో చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ రామానుంజులరెడ్డి, మోత్కూరులో మునిసిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీ నర్సింహారెడ్డి, వైస్‌చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు, రాజా పేటలో తహసీల్దార్ దామోదర్, సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి, పంచాయతీ సిబ్బంది కవిత పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం...

భూదాన్‌పోచంపల్లి : విద్యాభివృద్ధితోనే దేవాభివృద్ధి సాధ్యం అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని గౌతమీ గ్రామర్ స్కూల్ సిల్వర్‌జూబ్లీ ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. స్కూల్ కరస్పాండెంట్ రావుల జంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో గౌతమీ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ రావుల జంగయ్య, భువనగిరి ప్రొఫెసర్ డాక్టర్ జి రామదాసు, ప్రొఫెసర్ తడక యాదగిరి, సారపు అచ్చయ్య, పాల్గొన్నారు.

రాజాపేట : మండలం జాల గ్రామానికి చెందిన మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లెపల్లి రాంరెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందారు. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి శనివారం రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అలాగే గ్రామంలో రైతులతో మాట్లాడి పలు వివరాలను అడిగి తెలు సుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నట్టు తిరుమలేష్, సందెల భాస్కర్, వెంకట్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పల్లె సంతోష్‌గౌడ్, ఉప్పలయ్య, స్వామి పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : ఆలేరు తహసీల్దార్‌గా అంజిరెడ్డిని నియమిస్తూ కలెక్టర్ హనుమంతు కె జెండగే శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన శ్రీనివాస్‌రెడ్డి కలెక్టరేట్‌లో సూపరి ంటెండెంట్‌గా బదిలీ కావడంతో భువనగిరి తహసీల్దార్‌గా పనిచేస్తున్న అంజిరెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

సంస్థాన్ నారాయణపురం : వాచ్య తండాకు చెందిన రేషన్‌డీలర్ వాంకుడోతు రత్నునాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడి కుటుంబానికి జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం రూ. 50 వేలు సంఘం జి ల్లా అధ్యక్షుడు ఎలాగల రాజయ్య, రాష్ట్ర కార్యదర్శి కం దుల శంకర్ అందజేశారు. కార్యక్రమంలో కోయల గ రాడెం వెంకటేశం, ఐతరాజు యాదయ్య, ఎడ్లదర్శన్‌రెడ్డి, దూడల బుచ్చయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రానికి చెందిన ఉప్పరమెని ఆగయ్య ముదిరాజ్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఉప్పల లింగస్వామి పరామర్శించి రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఉప్పరమెని యాదయ్య, ఉప్పల వెంకటేష్ నయీమ్ షరీఫ్, ఉప్పల కృష్ణ, జక్క నాగభూషణం, పాల్గొన్నారు.

మోత్కూరు : పొడిచేడు గ్రామంలో జిట్ట బాల నర్సయ్య, ఎర్రలింగమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సత్యనారాయణ చౌదరి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌మధు వారి మృతదేహాలకు నివాళులర్పించారు. మృతుల కుటుంబసభ్యులను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు అందించారు. సింగిల్ విండో డైరెక్టర్ జిట్ట లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ లెంకల భిక్షం, నర్సింహ, సోములు, మల్లేష్, యాదగిరి ఉన్నారు.

మోత్కూరు : మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని జటంగిబావి గ్రామంలో పరాల మంజులా భాస్కర్ ఆయిల్ పామ్ తోటను ఏవో వి.కీర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు పట్ల ఆసక్తి ఉన్న వారు ఫీల్డు అసిస్టెంటు మమతను 709358 5983 నంబరులో సంప్రదించాలన్నారు. ఏఈవో ఎం.అశోక్‌కుమార్, రైతు భాస్కర్ ఆమె వెంట ఉన్నారు.

భువనగిరి టౌన్ : ఏపీలలోని తూనీలో జరిగిన సీబీఎస్ఈ క్లస్టర్-7 కబడ్డీ పోటీల్లో అండర్-14 బాలికల విభాగంలో భువనగిరిలోని న్యూ డైమెన్షన్ హై స్కూల్ ద్వితీయ బహుమతి సాధించింది. ఈ మేరకు శనివారం ఏపీ హోం మంత్రి వలుగపూడి అనిత బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతి సాధించిన కెప్టెన్ జనగాం సుష్మాస్వరాజ్, క్రీడాకారులను ప్రిన్సిపల్ శ్వేతారెడ్డి, సువాలి ఎస్టేట్ చైర్మన్ పులిమామిడి సుభాష్‌రెడ్డి, డైరెక్టర్ పులిమామిడి సుచిత్రరెడ్డి, ఉపాధ్యాయులు అభినం దించారు.

భువనగిరి టౌన్: మిలాద్ ఉన్ నబీ వేడుకలలో భాగంగా శనివారం భువనగిరిలోని ఖాదీం జామియా ఇస్లామియా అరేబియా పాఠశాలలో మహ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వందమందికి పైగా విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. మహ్మద్ ప్రవక్త జీవన విశిష్టత, ఆయన బోధనలను అందరూ తెలుసుకోవాలని మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి అన్నారు. పాఠశాల నిర్వాహ కులు రహీముద్దీన్, సుజాయుద్దీన్, ముస్తాఫా కదిరి, ఇక్బాల్ అహ్మద్, ఇషాక్ పర్య వేక్షించారు.

ఆలేరు రూరల్ : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్ఐ రజినీకర్ అన్నారు. ఆలేరులో రుద్రమహాదేవీ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీలో శనివారం నిర్వహించిన కరాటే బెల్ట్ గేడింగ్ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బెల్ట్‌లను అందజేశారు.

ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం

▸▸ *మోతీరాంతండా ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్*

తుర్కపల్లి : ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని 31 పంచాయతీలలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు 437 పనులు చేపట్టగా 4కోట్ల 14లక్షల 23వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించగా ఇందులో కూలీలకు రూ. 3, 88,35.206 కోట్ల కూలీలకు చెల్లించగా మెటీరియల్ కాంపొండ్ కింద రూ2, 58, 7,794 ఉన్నాయి. గత నెల 27 నుంచి ఈ నెల 4 వరకు సామాజిక తనిఖీ బృందాలు ఎస్ఆర్‌పీలు, డీఆర్‌పీలు గ్రామాల్లో పర్యటించి చేపట్టిన పనులపై తనిఖీ నిర్వహించి గ్రామ సభల్లో చదివి వినిపించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించడంతో పాటు పనులు అవకతవకలు జరిగినందుక మోతీరాం తండా ఫీల్డ్ అసిస్టెంట్ భీమాను సస్పెండ్ చేసినట్లు ప్రిసైడింగ్ అధికారి సురేష్ తెలిపారు. అలాగే పనుల్లో అవకతవకలు జరిగినందుకుఈసీకి రూ.1414, టీఏలకు రూ.13636, పంచాయతీ కార్యదర్శులకు రూ.1,17,600, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.7,483, ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.1,29,394 జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య వర్ధన్, అంబుడ్స్‌మెన్ వీరమల్లు, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీవో లింగంపల్లి నర్సయ్య, అధికారులు పాల్గొన్నారు.